# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 22 జనవరి , 2026 | పేజీలు : 08


## మండల స్థాయి సోషల్ టాలెంట్




**ప్రజాపక్షం/రామన్నపేట** : తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో రామన్నపేట మండలంలో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రథమ బహుమతి బి.సాత్విక జిల్లా పరిషత్ గరల్స్ హై స్కూల్ రామన్నపేట, ద్వితీయ బహుమతి పి.వర్షా జిల్లా పరిషత్ హై స్కూల్ జనంపల్లి, తృతీయ బహుమతి బి.నిశ్వంత్ జిల్లా పరిషత్ హై స్కూల్ మునిపంపుల విద్యార్థులకు మండల విద్యాధికారి జి.జ్యోతి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు స్వరూప రాణి, ఎం.ప్రేమలత, బి.నర్సిరెడ్డి, త్రివేణి ప్రసాద్, శంకర్, కొండల్ రెడ్డి, మహేష్, విజయ, సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ల స్వీకరణ కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ బుధవారం రాత్రి పరిశీలించారు. మిర్యాలగూడ మున్సిపాలిటిలో సుమారు 48 వార్డులు ఉన్నందున మున్సిపల్ కార్యాలయం అనుకూలంగా లేకపోవడంతో పక్కనే ఉన్న డాక్టర్ అంబేద్కర్ ఎస్సీ భవన్, మహాత్మ జ్యోతిరావుపూలే బీసీ భవన్, సంత్ సేవాలాల్ రాగ్యానాయక్ ఎస్టీ భవన్‌లను ఆయన పరిశీలించారు. ఒక్కొక్క భవనంలో 16 వార్డులకు నామినేషన్లు స్వీకరించే విధంగా ఆర్‌వోల ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరించేందుకు అనుకూలంగా ఉంటుందని కమీషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన వెంట మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, డీఈఈ వెంకన్న, ఏఈ నవీన్, టీపీవో కె.అంజయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, టీపీబీవో చరణ్ తేజ, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలు ఉన్నారు.

## విద్యార్థులకు సాంకేతికతతో కూడిన విద్య

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఉపాధ్యాయులు శిక్షణ తరగతుల ద్వారా నూతన సాంకేతికత నైపుణ్యం పెంపొందించుకొని విద్యార్థులకు సాంకేతికతతో కూడిన విద్యనందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు మినిస్ట్రి ఆఫ్ ఎడ్యుకేషన్ వారు నిర్వహిస్తున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఎంపవరింగ్ కెజిబివి వార్డెన్స్ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మాస్టర్ ట్రైనర్స్ ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం వలన ఉపాధ్యాయులలో నూతన సాంకేతికత పెంపొందించుకొని విద్యార్థులకు సాంకేతిక విద్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజి ద్వారా విద్య నేర్పించడం జరుగుతుందన్నారు. కెజిబివి రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులలో ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంటుందన్నారు. దీనికి కారణం ఉపాధ్యాయులు ఎక్కువ సమయం కేటాయించడం విద్యార్థులకు కూడా భోజనం వసతి కల్పించి ఎక్కువ సమయం ఉపాధ్యాయులతో మమేకం కావడం వలన ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉన్నదన్నారు. మీరు తీసుకున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ మరల స్కూల్‌కి వెళ్ళిన తరువాత మీతోటి ఉపాధ్యాయులకు కూడా అందించాలని సూచించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఇంకా పోటీపడి కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా ఉండాలని విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులలో బోధన సామర్థ్యం ఇంకా పెంచాలని రెసిడెన్షియల్ స్కూలల్లో చదివే ఎక్కువ శాతం మంది పిల్లలు గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు వస్తారన్నారు. కాబట్టి వారికి ఉన్నతమైన చదువు అందించి గ్రూప్స్, మెయిన్స్, సివిల్స్ పరీక్షలకు పోటీపడే విధంగా తయారు చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో డిఇఓ అశోక్, నోడల్ ఆఫీసర్ జిఇసిఓ పూలన్, మాస్టర్ ట్రైనర్స్ నిర్మల జ్యోతి, తవిటి నాయుడు, సూర్యకళ పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి

### టిఎన్‌జిఒ యూనియన్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలన్నింటినీ సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్‌లో బుధవారం జిల్లా టిఎన్‌జిఓ యూనియన్ 2026 సంవత్సరం నూతన డైరీ,క్యాలెండర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ఈహెచ్ఎస్,పెండింగ్ బిల్లులు డిఏ విడుదల పరిష్కారం కొరకు సిఎంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. టిఎన్‌జిఓ యూనియన్ బిల్డింగ్ పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఉద్యోగులు బాధ్యతగా పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమములో టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి,కార్యదర్శి జే.శేఖర్ రెడ్డి,ఎన్‌డిసిఎంఎస్ మాజీ చైర్మన్ బోళ్ల వెంకట రెడ్డి,సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షుడు సిహెచ్.నర్సింహ చారి,విజయ్,మాజీ అధ్యక్షుడు ఏడుదొడ్ల వెంకట్రామిరెడ్డి,కోశాధికారి జయరాజు,అసోసియేట్ అధ్యక్షులు డి.ఐ రాజు,దశరథ,ప్రదీప్,లక్ష్మయ్య,రమ్య పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి కదులుతున్న పల్లెలు

### మునుగోడులో వీడుతున్న 'మద్యం' మత్తు

### కఠినంగా అమలవుతున్న రాజగోపాల్ రెడ్డి మద్యం రూల్స్

### ఊర్లలో బెల్ట్ షాపులు లేకుండా యువత కౌన్సిలింగ్

### హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు




**ప్రజాపక్షం/యాదాద్రి** : మునుగోడు గడ్డపై ఇప్పుడు ఒక నిశబ్ద విప్లవం సాగుతోంది. రాజకీయాలంటే కేవలం ఓట్లు, సీట్లు మాత్రమే కాదు.. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల క్షేమం కూడా అని నిరూపిస్తున్నారు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మద్యం మహమ్మారి వల్ల చితికిపోతున్న సామాన్యుడి బతుకుల్లో వెలుగులు నింపేందుకు ఆయన తీసుకున్న 'మద్యం నియంత్రణ' నిర్ణయం ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**తగ్గని పట్టుదల.. మారిన సమయపాలన!**

మద్యం వ్యాపారులు లాభాల కోసం ఒత్తిడి తెచ్చినా, తన పంథా మార్చుకోని రాజగోపాల్ రెడ్డి.. 'ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం వద్దు' అని తెగేసి చెప్పారు. ఆయన పెట్టిన నిబంధనలు ఇప్పుడు మునుగోడులో కఠినంగా అమలువుతున్నాయి. మధ్యాహ్నం 1 గంట తర్వాతే వైన్ షాపులు ప్రారంభమవుతున్నాయి. సాయంత్రం 6 గంటల తర్వాతే పర్మిట్ రూమ్లకు అనుమతిస్తున్నారు. పగలు తాగడం మానేసి, పనిపై దృష్టి పెట్టాలనేదే రాజన్న నిర్ణయం వెనుక ఉన్న అసలు ఉద్దేశం.

**గ్రామాల్లో ఉద్యమ రూపం :**

బెల్ట్ షాపుల నిర్మూలన రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో మునుగోడు పల్లెలు చైతన్యవంతమయ్యాయి. ముఖ్యంగా మహిళలు, యువత ఈ ఉద్యమాన్ని భుజానికెత్తుకున్నారు. చౌటుప్పల్ సంస్థాన్ నారాయణపురం మునుగోడు మండలాల్లోని పలు గ్రామాలతో పాటు

గట్టుప్పల్ మండలం వెల్మకన్నే వంటి గ్రామాల్లో యువత ర్యాలీలు నిర్వహిస్తూ, కిరాణా షాపుల్లో చాటుమాటుగా మద్యం అమ్ముతున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. 'ముందు మా ఊరు మారాలి తర్వాతే మా నాయకుడి ఆశయం నెరవేరుతుంది' అనే పట్టుదలతో గ్రామస్తులు బెల్ట్ షాపులను తరిమికొడుతున్నారు.

గతంలో బెల్ట్ షాపులు రద్దు చేసిన గ్రామాలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా రూ.5 లక్షల ప్రోత్సాహకాన్ని అందించి, రాజగోపాల్ రెడ్డి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు.

**ఆదర్శవంతమైన నాయకత్వం**

ఏదైనా మార్పు రావాలంటే అది మనతోనే మొదలవ్వాలని నమ్మే నాయకుడు రాజగోపాల్ రెడ్డి. తనతో పాటు ఉండే కార్యకర్తలు, అనుచరులు ఎవరూ పగటిపూట మద్యం సేవించకూడదని ఆయన 'హుకుం' జారీ చేశారు. నాయకుడి మాటకు కట్టుబడి అభిమానులు కూడా మద్యానికి దూరం కావడం విశేషం.

'నేను తాగుడుకు వ్యతిరేకం కాదు.. కానీ పని మానేసి రోజంతా తాగే విధానానికి, దానివల్ల చిన్నాభిన్నమయ్యే కుటుంబాలకు నేను వ్యతిరేకం.' అని అంటున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంకల్పం నెరవేరుతుంది అనడానికి కూలీలు, కార్మికులు పగటిపూట సంపాదించిన డబ్బు మద్యానికి ఖర్చు కాకుండా ఇంటికి తీసుకువెళ్లడమే ఇందుకు నిదర్శనం.

**మహిళల హర్షం:** ఊర్లలో బెల్ట్ షాపులు లేకపోవడంతో మహిళలు ప్రశాంతంగా ఉన్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మద్యం వల్ల యవ్వనంలోనే ప్రాణాలు కోల్పోతున్న ఉదంతాలను గమనించి, యువత ఈ నియంత్రణకు మద్దతు తెలుపుతోంది. మునుగోడులో మొదలైన ఈ మార్పు కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితం కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది. రాజకీయ నేతలు సంకల్పిస్తే సమాజంలో ఎంతటి మార్పునైనా తీసుకురావచ్చని నిరూపించిన రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ప్రజలు సెల్యూట్ చేస్తున్నారు.

## మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రజలకేమి చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం

### రాబోయే రాజ్యం బిసిలదే : తీన్మార్ మల్లన్న

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** గత పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలేమిలేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేక మాటతప్పిందని, రాబోయే రోజుల్లో బీసీలు ఐక్యమత్యంగా ఉండాలని, రాబోయేది బీసీల రాజ్యమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలో ఆయా గ్రామాల్లో టిఆర్‌పి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 11 గ్రామాలకు చెందిన సుమారు 15 వందల మంది వివిధ పార్టీల నుండి తీన్మార్ మల్లన్న సమక్షంలో టీఆర్పీ పార్టీలో చేరారు. అనంతరం ధర్మారం గ్రామంలోని శ్రీ సాయిరామ కళ్యాణ వేదికలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగాలంటే టీఆర్పీ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తుర్కపల్లి మండలంతో బీసీ శంఖారావాన్ని పూరించినట్లు అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా పార్టీని విస్తరింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ సూదగాని హరిశంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలబోయిన ఓదెలు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ పాల్గొన్నారు.





## మైనర్లకు పెళ్ళిలు చేయొద్దు

**ప్రజాపక్షం/మోతె :** మైనర్లకు పెళ్లిలు చేయవద్దని 18 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేయాలని సర్పంచ్ వాసంశెట్టి అరుణ కిషన్ రావు అన్నారు. బుధవారం మండలంలోని మామిళ్ళగూడెం, తుమ్మలపల్లి గ్రామాలలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వయస్సు రాకముందే పెళ్ళిలు చేస్తే ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులు వస్తాయని, కుటుంబాలలో అనేక సమస్యలు వస్తాయని చెప్పారు. చాటుమాటుగా పెళ్ళిలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళగూడెం గ్రామ సర్పంచ్ కొరివి నాగమణి వీరస్వామి, గ్రామ కార్యదర్శులు సతీష్‌రెడ్డి, సంతోష్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి స్వచ్ఛంద కార్యకర్తలు గుద్దేటి వెంకన్న, పల్లెల లక్ష్మణ్, యస్ కృష్ణవేణి, ఉపసర్పంచులు వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**ప్రజాపక్షం/నూతనకల్ :** తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ నేడు (గురువారం) మండలానికి విచ్చేయుచున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బక్కహేమ్లతండలో ఇటీవల నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి, మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వివరించారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు భద్రతపై అవగాహన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు బుధవారం రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంవీఐ ఎండి.అహ్మద్‌అలీం మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ గమ్యాన్ని సురక్షితంగా చేరాలంటే రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను అతిక్రమిస్తే జరిమానా, జైలు శిక్ష తప్పదన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల కరస్పాండెంట్ మారుతి వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూర్:** మొటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో ఇటీవల మరణించిన బోనగిరి చంద్రయ్య గౌడ్, పంతుల నర్సయ్య కుటుంబ సభ్యులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి సహకారంతో 50 కేజీల చొప్పున బియ్యాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. స్థానిక సర్పంచ్ బుడిగే బాల రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నూనె ముంతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన ఉండాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిమార్ట్ ఎదుట డిమార్ట్ ఉద్యోగులకు, ఆటో డ్రైవర్లకు, ట్యాక్సి వాహనదారులకు, వినియోగదారులకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం అవగాహన కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిమార్టు విధుల నిర్వహణ కోసం వచ్చే సిబ్బంది జాగ్రత్తగా గమ్యానికి చేరుకోవాలని రోడ్డుదాటే క్రమంలో నియమ నిబంధనలు పాటించాలని కోరారు. పిల్లలకు ఎట్టి పరిస్థితులో వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తామని, వేగంగా వాహనాలు నడపమని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరిస్తామని పౌరుల బాధ్యతగా ఉంటామని ఉద్యోగులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు సాయిరాం, సాయితేజ, మహేందర్, మహిళా ఎస్‌ఐ నీలిమ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రోగాల పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. రూల్స్‌కు వ్యతిరేకంగా వాణిజ్య సముదాయాల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను నియంత్రించాలన్నారు. పట్టణంలో వైద్యం వ్యాపారంగా మారిందని, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయన్నారు. పేదల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకోని పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నాయని అన్నారు. వేలకు వేలు ఫీజులు తీసుకుంటూ కనీసం లేబుల్లో ఆసుపత్రుల్లో కాని ఫీజుల పటికను ఎక్కడ కూడా ఉంచడం లేదన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావుయాదవ్, ఎస్పీ నాయుడు, దొనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఎక్సలెన్సీ అవార్డుకు శ్రీకాంత్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** స్వామి వివేకానంద ఎక్సలెన్సీ అవార్డుకు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గొట్టిపర్తి శ్రీకాంత్ ఎంపికయ్యారు. బుధవారం తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం హైదరాబాద్‌లో సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బత్తుల హేమంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లో ఈ అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీలు మధుసూదనా చారి, బొగ్గారపు దయానంద్‌లు ముఖ్య అతిధులుగా హాజరై శ్రీకాంత్‌కు అవార్డు అందజేశారు. 2000వ సంవత్సరంలో శ్రీసాయి వాసవి కంప్యూటర్ సంస్థ యందు ప్రస్థానం మొదలు పెట్టిన శ్రీకాంత్ కంప్యూటర్ విద్యను విద్యార్థులు, ఉద్యోగులు, ఆసక్తి కలిగిన వారికి కంప్యూటర్ నేర్పించడం జరిగింది. 2012వ సంవత్సరంలో మీ సేవా కేంద్రం ప్రారంభించి దాని ద్వారా పలువురికి ఉపాధి కల్పిస్తూ 2016వ సంవత్సరంలో తెలంగాణ మీసేవా ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మందికి ఆపదలో ఉన్నవారికి సహకారాన్ని అందించారు. అదేవిధంగా 2025లో రాష్ట్ర కోశాధికారిగా ఉండి నిరుపేదలకు, తోడునీడగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా ఎక్సలెన్సీ అవార్డును అందజేయడం సంతోషంగా ఉందన్నారు.

## యాదగిరిగుట్టలో ఘనంగా జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** యాదగిరి గుట్ట పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో బుధవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేష్ పద్మశాలి జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంఘం తరపున ముద్రించిన నూతన క్యాలెండర్‌ను సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. పద్మశాలీల మూలపురుషుడు శ్రీ భక్త మార్కండేయ స్వామి అని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పద్మశాలీలు అందరూ ఐక్యతతో అభివృద్ధి పథంలో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కుల బాంధవ్యాలను పటిష్టం చేసుకుంటూ సామాజికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ముఖ్య నేతలు ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, కోశాధికారి మెరుగు మధుసూదన్, ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్, ఎర్రగుంట్ల చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులు ఎక్కల దేవి భాస్కర్, కుసుమరాజు, అఖిల భారత పద్మశాలి అన్న సత్రం ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జ బలరాం, కైరంకొండ సుధీర్, పుల్లం చక్రపాణి, భోగ పురుషోత్తం, పులగం బిక్షపతి, బుజ్జ నిర్మల, బొమ్మ సూర్యనారాయణ, మాజీ అధ్యక్షుడు ఎక్కల దేవి నరహరి, మాజీ ప్రధాన కార్యదర్శి అంకం రాజు, మాజీ కోశాధికారి మార్గం సుధాకర్, వాస్తు నిపుణులు రచ్చ సురేష్, కార్యవర్గ సభ్యులు గోర్ల జ్యోతి, గుర్రం వసంత, భీమనపల్లి లక్ష్మీ నారాయణ, మెరుగు అనిల్ బాబు, వల్లకాటి సురేష్, మిర్యాల కృష్ణ, సంఘ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## న్యాయం జరిగే వరకూ పోరాటం

**ప్రజాపక్షం/మోతె :** కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగిస్తామని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రా సతీష్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజేష్ మృతికి కారణమైన బాధ్యులైన కాపాడుతున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు జిల్లాలో జరుగుతున్న పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈనెల 24న కోదాడ నియోజక వర్గం కేంద్రంలో జరిగే ఎమ్మెల్యే పద్మావతికి వినతిపత్రం కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. 25న రాజేష్ చిత్రపటాలకు పాలాభిషేకం ఉంటుందని, ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 3 వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారపంగు రామాంజి, పుల్లూరి కర్ణాకర్ మాదిగ, విజయ్, సునీల్, యేసు, ఉపేందర్, సుందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వాహనాలను ప్రతి ఒక్కరు జాగ్రత్తగా నడపాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వన్ టౌన్ ఏఎస్ఐ శ్రీనివాస్ అన్నార. బుధవారం అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్‌లో భాగంగా డీజీపీ శివధర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌ల ఆదేశానుసారం కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మలిగిరెడి భీమార్జున్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకుగాను తమ ప్రాణాలను ఏ విదంగా కాపాడుకోవాలో సూచించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, అతి వేగం ప్రమాదకరమని అన్నారు. నిర్లక్ష్యంతో బాధ్యతా రాహిత్యంతో వాహనాలను నడిపి తమ ప్రాణాలను పోగొట్టుకోవద్దన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాష్యానాయక్, గోపమ్మ, హుస్సేన్, సైదులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక శాస్త్ర అధ్యయనం అవసరం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నేటి పోటీ ప్రపంచంలో నిలవాలంటే సామాజిక శాస్త్ర అధ్యయనం ఎంతో అవసరమని జిల్లా ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజీనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలో మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో నిర్వహించిన సాంఘీక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులపై ఉందని, ప్రతిభా పాటవ పరీక్షలో పాల్గొంటే విద్యార్థులకు ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. డివిజన్ స్థాయిలో మొత్తం 35 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సాంఘీక శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు నల్లమేకల వెంకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ఎంఈవోలు రవినాయక్, లక్ష్మణ్‌నాయక్, రమేష్, సైదిరెడ్డి, ఫోరం డివిజన్ అధ్యక్షుడు పులపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.





## అంగన్ వాడీ బిల్డింగ్‌కు శంకుస్థాపన

**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ విప్, ఆలేరుఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మోటకొండూరు సర్పంచ్ భూమాండ్ల జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 3వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రానికి ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నోయేండ్లుగా ఆంగన్‌వాడి కేంద్రానికి స్వంత భవనం లేక అద్దే భవనాలలో సరియైన వసతులు లేక అనేక అవస్థలు పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంగపల్లి సౌందర్య మహేందర్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య కల్యాణోత్సవం



**ప్రజాపక్షం/యాదాద్రి :** అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను నిర్వహించారు. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆనంద పరవశులయ్యారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3,000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీ కృష్ణ, గోపీకృష్ణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రత్యేక గ్రీవెన్స్ రద్దు

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం 22న రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం నిర్వహించే గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం ఉండదని, ప్రజలు, ఉద్యోగులు వారి యొక్క సమస్యల పై దరఖాస్తులను ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఐఎన్‌టియుసి స్టేట్ జనరల్ సెక్రటరీ యరగాని నాగన్నగౌడ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డిలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో 8మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ చెనగాని సాంబయ్య, గరిడేపల్లి మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు చెనగాని వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.



## క్రాస్ కంట్రీ రేస్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం/రామన్నపేట :** మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బుధవారం జరిగిన ఇంటర్ కాలేజీ క్రాస్ కంట్రీ రేస్ పోటీల్లో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పోటీలలో విద్యార్థులు సునీల్, నీలవేణి, నవీన్, మోటే నవీన్, రాజు, పి.నవీన్, సాయి తేజ పాల్గొన్నారు. వీరిలో నుండి సునీల్, నవీన్‌లు మహాత్మా గాంధీ యూనివర్సిటీ తరపున ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ రేస్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ విద్యార్థులకు మెమెుటోను బహుకరించారు. అదేవిధంగా ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ రేస్ పోటీల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి యూనివర్సిటీకి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.



విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రవీందర్ రావు అభినందిస్తూ, రామన్నపేట డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి, కళాశాలకు గుర్తింపు తీసుకు రావడంలో విద్యార్థుల కృషికి హర్షం వ్యక్తం చేశారు.

## సిబిఐ విచారణ జరిపించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** కర్ల రాజేష్ లాకప్ డెత్ మృతికి కారకులైన పోలీసులపై సిబిఐ విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లోని మహావీర్ హాల్లో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దోషులను శిక్షించేంత వరకు ఉద్యమం ఆపేది లేదన్నారు. గురువారం (నేడు) జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసేందుకు మండల నాయకత్వం ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈనెల 25న మండల కేంద్రాల ప్రధాన కూడళ్లల్లో మానవహారాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి, సిఐ లింగం, కోదాడ డిఎస్‌పి, జిల్లా ఎస్‌పిలపై శాఖాపరమైన చర్యలు తీసుకునేంత వరకు ప్రజాఉద్యమాన్ని నిర్మించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న, వినయ్ బాబు మాదిగ, శేఖర్ మాదిగ, సైదులు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, ములకలపల్లి రవి మాదిగ పాల్గొన్నారు.

## జాన్‌పహడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకవీడు:** పాలకవీడు మండలంలోని జాన్‌పహడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు గురువారం రాత్రి గుసూల్ షరీఫ్ తో ప్రారంభమై రెండవ రోజు శుక్రవారం ఉదయం సందల్ ఖాన్ ముజావర్ మొహినుద్దీన్ ఇంటి నుంచి పది గంటలకు పవిత్రం గంధంతో జాన్‌పహడ్ బయలుదేరి పురవీదుల్లో తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు దర్గాకు చేరుకుని గంధాన్ని బాబాగారి సమాదులపై ఎక్కించటంతో గంధం మహోత్సవం ముగుస్తుందని, మూడవ రోజు శనివారం సాయంత్రం దీపారాదన చేసి పాతెహా ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు పంచటంతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి. ఈ దర్గాకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందుతుందన్నారు. ఇప్పటికౌన ప్రభుత్వం పట్టించుకొని పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు, ప్రజలు, భక్తులు కోరుతున్నారు.




## భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** శివ భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కాలనీలో శ్రీ మార్కండేయ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ఉపాధ్యక్షులు సూరెపెల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణం, బోడ మార్కండేయ, వనం విఠల్, కొంగరి నరసింహ, మహేశ్వరం అశోక్, చిందం ఉమాకాంతం, గంజి చంద్రయ్య, దొంత సత్తయ్య, గంగుల మురళి, దొంత నాగరాజు, అశోక్, నారాయణ, అంబదాస్, గందూరి నరేష్, సూరెపేల్లి జగన్, ధనంజయ, యాదగిరి, రవి, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాద నివారణకు కృషి చేయాలని బీబీనగర్ ఎస్‌హెచ్‌ఓ సిఐ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పగా ధరించాలని కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా వాహానాలను అతివేగంగా నడిపిస్తూ ప్రక్క న వారికి సైడ్ ఇవ్వకుండా వెళ్లి నిబంధనలను ఉల్లంఘించవద్దని ఆయన కోరారు. అతివేగం ప్ర మాద కరమని ట్రాఫిక్ నిబంధన ప్రకారం వేగంగా వాహానాలు నడపాలని కోరారు.






## మైనర్‌లు వాహనాలు నడిపితే సీజ్ చేస్తాం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** రోడ్డు భద్రత ఉత్సవాల (arrive alive program) సందర్భంగా స్థానిక ఎస్సై జె.జగన్ వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఎస్సై జె.జగన్ మాట్లాడుతూ మద్యం తాగి వాహానాలు నడపడం వల్ల అనేక ప్రాణ నష్టాలు జరుగుతున్నాయని ఇటువంటి ప్రమాదాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్, ఇటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, వేగ నియంత్రణ పాటించడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్, ఎంపీఓ నరసింహారావు, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జైలు, జరిమానా



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష, జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ముగ్గురిని కోర్టులో హాజరుపర్చగా ఒకరికి రెండు రోజుల జైలు, రూ.500 జరిమానా, మరో ఇద్దరికి కలిపి రూ.3వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ వివరించారు. మద్యం సేవించి వాహానాలు నడిపితే జరిమానాతోపాటు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## మండలస్థాయి టాలెంట్ టెస్టు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గరిడేపల్లి మండల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మండలస్థాయి టాలెంట్ టెస్టు పోటీలను మద్యాహ్నం గరిడేపల్లి హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో ఇంగ్లీష్ మీడియం విభాగంలో పొనుగోడు హైస్కూల్ విద్యార్థిని సాత్వికసిరి ప్రధామస్థానంలొఓ, గడ్డిపల్లి హైస్కూల్‌లో విద్యార్థిని వైష్ణవి ద్వితీయ స్థానంలో, తెలుగు మీడియం విభాగంలో వెలిదండ హైస్కూల్ కుచెందిన విజయ్ ప్రధమ స్థానంలో, లావణ్య ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి, జిల్లాస్థాయిలో టాలెంట్ టెస్టులో ఫిబ్రవరి మొదటివారంలో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిమ్మల శ్రీనివాస్, పి.నాగరాజు, సివిరావు, బచ్చలకూరి నాగయ్య, సునిత, జ్యోతి, రవి, సతీష్, కమల పాల్గొన్నారు.

## నర్సరీ పనుల ప్రారంభం



**ప్రజాపక్షం/చివ్వెంల :** గ్రామాన్ని పచ్చని హరితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తామని సర్పంచ్ గుడిసె రామకృష్ణ అన్నారు. మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు, నర్సరీ పనులను సర్పంచ్ గుడిసె రామకృష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణతోపాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనులు చేపట్టినట్లు చెప్పారు. పంచాయితీ కార్యదర్శి రాంకోటి, గ్రామ ఉప సర్పంచ్ పల్లెటి వీరమ్మ వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బొడ్డుపల్లి యాదయ్య విజయల కుమార్తె స్రవంతి ప్రవీణ్‌ల నిశ్చితార్థం బుధవారం పోలేపల్లి ఎక్స్ రోడ్డులోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈకార్యక్రమానికి దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పిసిసి సభ్యులు జాలే నర్సింహారెడ్డి, మాజీ ఎంపిపి పార్వతిచందు, మాజీ వైస్ ఎంపిపి జాలే ప్రేమలరెడ్డి, తిలక్‌రెడ్డి, సర్పంచులు లాల్‌సింగ్, చిరంజీవి, సత్యనారాయణ, ధనయ్య, వెంకటయ్య, తిరుపతిరెడ్డి, బాలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**ప్రజాపక్షం/గుండాల;** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని గుండాల ఎస్ఐ తేజం రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పిహై స్కూల్‌లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రయణాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని, సీటు బెల్ట్‌లను ధరించాలని వీటిని వాడడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షించుకోవడం జరుగుతుందని సూచించారు. మైనర్లకు బైకులను, కార్లను ఇవ్వకూడదని ఇలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విష్ణు కాంప్లెక్స్‌లోకి మార్చిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన భవనంను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, వ్యాపారస్థులు, మహిళా సంఘాల సభ్యులు బ్యాంక్ అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు 5కోట్ల 22లక్షల రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఏఐఎఫ్ పథకం కింద 5గురు రైతులకు ట్రాక్టర్ రుణాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏజిఎం విజయ్, రిజినల్ మేనేజర్ భాస్కర్‌గౌడ్, దేవేందర్, వెంకటేష్, బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, బ్యాంక్ సిబ్బంది సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్‌పి క్యాంప్ ఆస్తులను కాపాడాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు ఆస్తులు కాపాడాలని, కూలిపోతున్న కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, శాఖేతరులకు భవనాలు ఇవ్వకుండా చూడాలంటూ అధికారులు, సిబ్బంది బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంపు కాలనీలో క్వార్టర్స్ కోసం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ, ఎన్ఎస్పీ సబ్ డివిజన్ మధ్య వివాదం చోటు చేసుకున్న అనంతరం ఎన్ఎస్పీ అధికారులు, సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ నుంచి ఎఇ1 క్వార్టర్ వరకు ప్రదర్శనగా క్వార్టర్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎన్ఎస్పీ సబ్ డివిజన్ కార్యాలయం భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో క్యాంపులోని ఎఇ టైపు క్వార్టర్ కొన్నాళ్లుగా



ఖాళీ ఉండడంతో అందులోకి ఎన్ఎస్పీ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఖాళీగా ఉన్న ఎఈ టైప్ క్వార్టర్‌ను శుభ్రం చేసి అందులోకి కార్యాలయాన్ని మార్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నాయని సబ్ రిజిస్ట్రా సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్ వచ్చి ఎన్ఎస్పీ సబ్ డివిజన్ దస్త్రాలు, బీరువాలు బయటపెట్టారు. దీంతో సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది తీరును ఎన్ఎస్పీ సిబ్బంది ఖండించారు.

# మిర్యాలగూడ తహసీల్దార్‌గా శ్రీనివాసులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ తహసీల్దార్‌గా పారునంది శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. గుర్రంపోడు మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు మిర్యాలగూడకు బదిలీ అయ్యారు. ప్రభుత్వం చేపట్టిన తాజా రెవెన్యూ అధికారుల బదిలీల్లో భాగంగా ఆయనను మిర్యాలగూడకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసులు గత ఏడాది మే2, 2025న గుర్రంపోడు మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. 8నెలల పాటు గుర్రంపోడు మండలంలో సేవలందించారు. తన 8నెలల స్వల్పకాలంలోనే భూరికార్డుల ప్రక్షాళన, ధరణి సమస్యల పరిష్కారంలో ఆయన తనదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉండి వారందించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. సిబ్బంది సమయ పాటించాలని అన్నారు. అనంతరం ఉద్యోగులు తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/నకిరేకల్ :** గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ నల్గొండ జిల్లా నూతన కమిటీని జిల్లా కేంద్రంలోని పశుగణాభివృద్ధి కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కావటి యాదయ్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూక మల్లేష్ యాదవ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేరుకు శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులుగా మేడి నర్సింహా,బోర వెంకన్న,జిల్లా కోశాధికారిగా యరోళ్ళ సురేష్,జిల్లా ప్రచార కార్యదర్శిగా కోరెపాక వెంకటయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులుగా యల్లంల శంభులింగం యాదవ్, జిల్లా సలహాదారులుగా జే.యాదగిరి,కె జగత్,జిల్లా సహాయ కార్యదర్శిగా కదిరె జానయ్య, గాలి లింగారెడ్డి, కమిటీ సభ్యులుగా జెల్లాల రవి,పి.నాగేష్,బొడ్డుపల్లి నర్సింహా, సాలికట్టి



రమేష్,వి.బాలాజీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో చిరుమర్తి వెంకన్న, నామ బిక్షం, భాస్కర్, వెంకటేశ్వర్,శేఖర్ పాల్గొన్నారు.

జీవి రమేష్ ను కలిసిన నూతన కార్యవర్గం: నూతనంగా ఎన్నికైన గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ జీవి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోపాల మిత్రుల సమస్యలను చర్చించారు.

# దండం పెడతాం.... చీకటి ఇండ్లలోకి దోలవయ్యా...

### భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

**ప్రజాపక్షం/కోదాడ:** గత రెండు దశాబ్దాలుగా ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు కాని, అప్పటి నుంచి ఇప్పటి వరకు కోదాడ పట్టణంలో ఖాళీ జాగాలో పాత గుడ్డలను డేరాలుగా మార్చుకుని బతుకు లీడుస్తున్నారు. చిరుమానాలేని కోతుల వాళ్లు... చిత్తు కాగితాలు ఎరుకోవడం... కోతులను ఆడించడం..పిల్లలతో సర్కస్ చేసుకోవడం తదితర పనులు చేసుకుంటూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్నారు. దుర్భర జీవితాలను అనుభవిస్తూ జీవచ్ఛలాల కాలం గడుపుతున్నారు. ఈ పరిణామంలో ఆ ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త చలిగంటి ప్రమీల వారి బాధలు గమనించి పులమార్లు తహసిల్దార్, ఆర్డీవో కార్యాలయానికి తిప్పి రేషన్‌కార్డులు మంజూరు చేయించడం విశేషం. ఇక 2023లో నాటి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బాలాజీనగర్‌లో 560 డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయించిన విషయం తెలిసిందే. కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్డీవో సమీక్షంలో సిసి కెమోరాలు మద్య నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేసిన క్రమంలో 12 మంది కోతుల వారికి కూడా ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇక మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులను గృహ ప్రవేశాలు చేయించే పరిస్థితిలో అసెంబ్లీ ఎన్నికల నోటఫికేషన్ వచ్చింది. వసతులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హెచ్చరించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం లబ్ధిదారుల ఎదుట తమ గొడును వెల్లబోసుకున్నారు. సమస్య పరిష్కారం అయ్యేదాక వదిలిపెట్టేది లేదన్నారు. త్వరలో మన ప్రభుత్వం వస్తుందని మంచి రోజులు వస్తాయని గుండెధైర్య చెప్పారు.



## శీతాకాల ప్రత్యేక శిబిరాల ప్రారంభం



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** ఎన్ఎస్ఎస్ శిక్షణ ద్వారా విద్యార్థులలో ఉన్న సేవాభావాన్ని వెలికి తీసే అవకాశంతో పాటు మంచి వ్యక్తిత్వం గల పౌరులుగా తయారువుతారని గ్రామ సర్పంచ్ ముప్పిడి మహేశ్వరీ అన్నారు.ఎన్‌జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ మండలంలోని కంచనపల్లి గ్రామం లో శీతాకాల ప్రత్యేక శిబిరాలను ప్రారంభించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంజి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట రమణారెడ్డితో పాటు గ్రామ సర్పంచ్ ముప్పిడి మహేశ్వరీ పాల్గొని శీతాకాల ప్రత్యేక సమావేశాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కంచనపల్లి పాఠశాల హెచ్ఎం సతీరెడ్డి, శారదా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మంద సావిత్రి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడుతూ..



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేస్తూ ప్రాణాలను కాపాడుతూ నేటి యువతకు,సమాజానికి ఆదర్శంగా మండల కేంద్రానికి చెందిన నడింపల్లి లింగయ్య యాదవ్ నిలుస్తున్నాడు. బుధవారం స్థానిక కామినేని ఆసుపత్రిలో డయాలసిస్ చికిత్స పొందుతున్న సంస్థనారాయణపురం మండలానికి చెందిన పేషెంట్‌కు అత్యవసర పరిస్థితిలో అరుదుగా లభించే నెగటివ్ గ్రూప్ రక్త దానం చేసి ఆపద నుండి కాపాడి ఆ కుటుంబంలో సంతోషాన్ని నింపాడు. ఈసందర్భంగా లింగయ్య మాట్లాడుతూ పలువురికి అత్యవసర స్థితిలో రక్త దానం చేయడం చాలా గర్వకారణంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం



**ప్రజాపక్షం/నాంపల్లి :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన బుధవారం నేరెళ్లపల్లిలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన వాస్తవ్యులు పొగాకు నాగేష్ పూరి గుడిసె పై ఉన్న విద్యుత్తు వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో గుడిసె దగ్ధమైందన్నారు.గుడిసెల్లో బంగారం,డబ్బులు,8క్వింటాళ్ల ధాన్యం సుమారుగా 7లక్షలు ఆస్తి నష్టం జరిగిందన్నారు. అదృష్టవశాత్తు ఆసమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. సంబంధిత అధికారులు పరిశీలించి తమ కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు నాగేష్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ నియోజకవర్గం డిండి మండలంలోని కందుకూరు, నిజాం నగర్ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు బుధవారం బిఆర్ఎస్ పార్టీని వీడి డిండి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, శాంతిగూడెం సర్పంచ్ చింతలపూడి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎంఎల్ఏ బాలునాయ్యక్ ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శ్రీకాంత్, వెంకటేష్,లక్ష్మణ్, కిరణ్, కిషోర్, అఖిల్, మధు, వెంకటయ్య, సంతోష్, రాజు, సంజయ్, నిజాం నగర్ నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వింజమూరు శేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఉప సర్పంచ్ నల్లవెల్లి వెంకటయ్య పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మాజీ జెడ్పిటిసి మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, మాజీ ఎంపిపి బిక్కు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న పున్న అలివేలు ఇంట్లో విద్యుత్ షాట్ సర్క్యూట్ అయి ఇంట్లో ఉన్న సామాగ్రి దగ్ధం కావడం జరిగింది. బుధవారం బాధితురాలు స్వగృహానికి వెళ్లిన ఎంఎల్‌ఏ బాలునాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎంఎల్‌ఏ వెంట దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రేణుక, నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చేపల పెంపకంపై అవగాహన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** చేపల పెంపకం, వరి పంటపై రైతులకు బుధవారం మండల కేంద్రంలోని హోటల్ 7 లో ఒక్క రోజు శిక్షణ తరగతులను నిర్వహించి ఏఓ జానకిరాములు అవగాహన కల్పించారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ గురించి, వరి పంటలో వచ్చే తెగుళ్ల గురించి క్లుప్తంగా రైతులకు వివరించి నివారణకు ఎలాంటి మందులు ఉపయోగించాలో ఆయన వివరించారు. ఏడిఏ శ్రీలక్ష్మి పిఏసిఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులందరికి యూరియా సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులకు పారదర్శకంగా యూరియాను అందించాలని అధికారులకు సూచించారు.

## ఘనంగా శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్దానిక వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వాసవి భవన్లో అమ్మవారి అభిషేకం పూజా కైంకర్యాలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు మంచి కంటి సంతోష్ కుమార్, అంజలి, దుర్గా,కార్యదర్శి పసునూరి సంపత్, సుమ,కోశాధికారి గర్రె వెంకన్న,పల్లెర్ల నాగలక్ష్మి,పట్టణ పురప్రముఖులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నాణ్యమైన భోజనం

**ప్రజాపక్షం/త్రిపురారం:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో విజయ్ కుమారి అన్నారు.బుధవారం కంపసాగర్ దుబ్బ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రవి నాయక్ స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ పివి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# చండూరులో కరపత్రాల కలకలం

### ఎన్నికల ముందు రచ్చకెక్కిన కాంగ్రెస్ అధిపత్య వర్గ పోరు

### సొంత పార్టీ నేతలపైనే అనుమానం

**ప్రజాపక్షం/చండూరు:** మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకుడు కోడి గిరి బాబు సోదరులపై కొందరు సొంత పార్టీ నాయకులు కరపత్రాలు పంపిణి చేయటం కలకలం రేపుతుంది.రాత్రికి రాత్రే రోడ్లపై వెలసిన ఈ కరపత్రాలు అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలను,ఆధిపత్య పోరును బట్టబయలు చేశాయి. చండూరు మున్సిపాలిటీ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే కరపత్రాలను వెదజల్లారు.అధికార పార్టీకి చెందిన చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కరపత్రాలను ముద్రించారు.గిరిబాబు కుటుంబం అరాచకాలకు పాల్పడుతోందంటూ అందులో తీవ్ర ఆరోపణలు చేశారు. తెల్లవారేసరికి ఊరంతా ఈ కరపత్రాలు కనిపించడంతో స్థానికంగా ఇది చర్చనీయాంశంగా మారింది.గిరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీస్‌లు వెంటనే రంగంలోకి దిగారు. చండూరులోని ప్రధాన కూడళ్లలో ఉన్న సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా హైదరాబాద్ నుంచి వచ్చిన ఒక కారులో కొందరు వ్యక్తులు ఈ కరపత్రాలను విసిరినట్లు గుర్తించారు. టెక్నాలజీ ఆధారంగా కారు నెంబర్‌ను ట్రేస్ చేసిన పోలీసులు, కారు యజమానిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.తన కారును చండూరు మండలానికి చెందిన ఇద్దరు నాయకులు తీసుకుపోయినట్లు కారు యజమాని పోలీసులకు చెప్పినట్లు తెలుస్తుంది.పోలీస్ లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు వేగవంతం చేశారు.ఈకరపత్రాల వ్యవహారం వెనుక చండూరు కాంగ్రెస్ పార్టీలో నడుస్తున్న ఆధిపత్య పోరే కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మున్సిపాలిటీలో నా మాటే నెగ్గాలి..నాదే పైచేయిగా ఉండాలి అంటూ నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. పార్టీ అగ్ర నాయకత్వం(హైకమాండ్)దృష్టిలో పడేందుకు,టికెట్ల విషయంలో లేదా పదవుల విషయంలో ఒకరినొకరు దెబ్బతీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం.ముఖ్యంగా సొంత పార్టీ నాయకుడిపైనే ఇలా కరపత్రాలు ముద్రించటం వెనుక, పార్టీలోని కార్యకర్తలలో అసహనం వ్యక్తమవుతుంది.తాజా ఘటనతో చండూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.పోలీసులు విచారణ పూర్తి చేస్తే గానీ అసలు సూత్రధారులు ఎవరన్నది బయటపడే అవకాశం ఉంది.

# విద్యార్థుల ఇంటికే ఉపాధ్యాయులు..

**చెరుకుపల్లి పాఠశాలలో వినూత్న ప్రయోగం..**

**ప్రజాపక్షం/డిండి;** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, వారిని విద్య వైపు మళ్లించేందుకు చెరుకుపల్లి జెడ్పి హైస్కూల్ ఉపాధ్యాయులు నడుం బిగించారు. పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించిన ఉపాధ్యాయులు నేరుగా విద్యార్థుల ఇళ్లకే వెళ్తున్నారు.



తల్లిదండ్రులకు అవగాహన.. సుదీర్ఘ కాలంగా పాఠశాలకు రాని విద్యార్థుల ఇళ్లను సందర్శించిన ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో బుధవారం మాట్లాడారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించేలా చూడాలని, పనులకు పంపకుండా బడికి పంపాలని కోరారు.

ఉన్నత శిఖరాలే లక్ష్యం...ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో వెనుకబడకూడదనే లక్ష్యంతోనే ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఉపాధ్యాయులు స్వయంగా తమ ఇళ్లకు వచ్చిపిల్లల చదువు గురించి ఆరా తీస్తుండడంపై విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సిబ్బంది తీసుకున్న ఈ చొరవను స్థానికులు అభినందిస్తున్నారు.

# గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గ్రామాల్లో ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక నీటి సరఫరా డ్రైవ్ చేపట్టనున్నట్లు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గ్రామాల వారీగా బోర్లు, హ్యాండ్‌పంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు.పనిచేయని మోటార్లు, లీకేజీలు, బ్రేక్‌డౌన్లను వెంటనే గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని చెప్పారు. తాగునీటి ట్యాంకులను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని,అవసరమైన చోట అదనపు బోర్లు,ప్రత్యామ్నాయ నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని చెప్పారు.త్రాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రత్యేక డ్రైవ్ విజయవంతానికి గ్రామ పంచాయతీ ప్రతినిధులు వినియోగించాలని, మహిళా సంఘాలు, ప్రజలు సహకరించాలని కోరారు. డిపిఓ శంకర్ నాయక్,ఆర్‌బ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు,ఈఈ శాంత కుమారి హాజరయ్యారు.

## బిజెపిలో చేరికలు



**ప్రజాపక్షం/చండూరు :** మండలంలోని బోడంగిపర్తి గ్రామానికి చెందిన జిల్లా నాయకులు వర్రికుప్పల యాదగిరి సమక్షంలో రాష్ట్ర నాయకులు,మునుగోడు అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వివిధ పార్టీల వార్డ్ నెంబర్లుతో పాటు సుమారు 20 మంది పైగా కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల అధ్యక్షులు,చామలపల్లి సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు జోగిగూడెం ఉపసర్పంచ్ పెండెం ఉపేందర్ గొల్లగూడెం ఉపసర్పంచ్ పల్లెపు స్వామి మండల నాయకులు నల్పరాజు యాదగిరి, పడసనబోయిన శ్రీను,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మాదగోని వెంకన్న, బోడంగి పర్తి బూత్ అధ్యక్షులు కట్కూరి రామలింగయ్య పాల్గొన్నారు.



## పేదింటి ఆడపిల్లలకు ప్రభుత్వం అండ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పేదింటి ఆడపిల్లలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో 365 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ పథకాల ద్వారా మొత్తం రూ.3కోట్ల 35లక్షల 38వేల 860ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఆడ పిల్లల పెండ్లిలు భారంగా మారడంతో ప్రభుత్వం ఈ పథకాల ద్వారా డబ్బులను అందించడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని వారి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘానికి శతాబ్ద కాలం పూర్తి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మండలంలోని చెర్వుగట్టులో గల శ్రీ సోమేశ్వర శివజ్ఞాన పీఠం నందు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఏర్పడి 100 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా అనుబంధం ఉండి నటువంటి 50 సంవత్సరాలుగా సంఘంతో అనుబంధం ఉండినటువంటి దంపతులు 60,70 సంవత్సరాలు వాళ్లు పైబడిన వాళ్లతో పీఠంలో వారి అనుభవాలను పంచుకొని అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఇటువంటి విశేష కార్యక్రమానికి దూషి రామకృష్ణ,విద్యా భారతి అఖిల భారత అధ్యక్షులు,రాష్ట్రీయ సేవకు సంఘ క్షేత్ర సంఘచాలకు కర్ణాటక తెలుగు రాష్ట్రాలకు వారి సందేశం ఇచ్చారు.ప్రధానంగా పంచ పరివర్తన గురించి సమాజానికి తెలియచేయాలని అందరూ కూడా అభిప్రాయాలను వ్యక్తం చేసి సమాజంలో ఇంకా హిందూ సంఘటితం కావలసిన చేయాలని అభిప్రాయపడ్డారు.

## డిగ్రీ విద్యలో నాణ్యత పెంపునకు కృషి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌ల సమావేశాన్ని ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.విద్యార్థుల 75హాజరు శాతం విధిగా పాటిస్తూ ప్రతి కళాశాల బయోమెట్రిక్ విధానాన్ని అమలు పరచాలని అన్నారు. ఉన్నత విద్యా మండలి సూచనల మేర నైపుణ్యాభివృద్ధికి ప్రతి విద్యాసంస్థ చర్యలు తీసుకోవాలని అందుకు హాజరు,బోధనపై దృష్టి సారించాలన్నారు.ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్యఫలిత కేంద్రిత విద్యా నమూనాపై సర్వత్ర చర్చ జరుగుతున్న సందర్భంగా ఈప్రాంత విద్యార్థులను పోటీ ప్రపంచంలో నిలిపేందుకు బాధ్యతగా సంస్కరణలు అవసరమని అన్నారు. ఈకార్యక్రమములో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ వై ప్రశాంతి,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం జయంతి, సమీన్ కాజ్మీ,సరిత,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.





## కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను వార్డు సభ్యులందరు తన దృష్టికి తీసుకువస్తే శాశ్వతంగా పరిష్కారం చూపిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి దాకు నాయక్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ కార్పొరేషన్ కమిషనర్‌గా శరత్ చంద్ర

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొం డ మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ హమ్మద్ హుజూరాబాద్ కమిషనర్‌గా బుధవారం బదిలీ చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జరి చేసింది.అయన స్థానంలోహైదరాబాద్ జిహెచ్‌ఎంసి లో పని చేస్తు న్న శరత్ చంద్రను నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌కమిషనర్‌గా నియమించడం జరిగింది. గురువారం శరత్ చంద్ర కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మునిసిపల్ కమిషనర్‌గా పూర్ణచందర్

**ప్రజాపక్షం/దేవరకొండ;** స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా ప్రమోషన్ పొందిన ఎం. పూర్ణచందర్ బుధవారం దేవరకొండ మునిసిపల్ కమిషనర్‌గా మునిసిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ పారిశుద్ధ్య నగరంగా ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిధులతో మునిసిపాలిటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు. అనంతరం దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌తో కమిషనర్ సమావేశం అయ్యారు.

## మున్సిపాలిటీ 4వ వార్డులో మౌలిక సదుపాయాలకు కృషి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మున్సిపాలిటీ నాలుగో వార్డులో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీధిదీపాల మరమ్మతులు,డ్రైనేజీల శుభ్రత పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ తెలిపారు.బుధవారం మున్సిపల్ సిబ్బంది సహకారంతో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. నాలుగో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు.

## స్వామివారి కల్యాణం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఇబ్రాహీంపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి కళ్యాణం 25 వతారీకు, ఆదివారం రథసప్తమి రోజున ఘనంగా జరిపించడం జరుగుతుందని, స్వామి వారి కళ్యాణానికి భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## సాగులో ఎరువుల వాడకాన్ని ఉపయోగించకూడదు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** వ్యవసాయం వరి పంటల సాగులో ఎరువుల వాడకంను వినియోగించకూడదని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రామచంద్రయ్య అన్నారు. బుధవారం భువనగిరిలోని ఓ హోటల్‌లో సీఆర్పీ, కృషి సఖీలకు ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. రసాయన రహిత, పర్యావరణ అనుకూల విధానంలో వ్యవసాయం చేసేందుకు రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యవసాయ పంటలలో రైతులే వరి విత్తనాలను తయారు చేసుకునే విధంగా అప్డేట్ కావాలన్నారు. అలాగే ఆవు పేడ వంటి వాటితో అధిక దిగుబడులు వచ్చే విధంగా రూపకల్పన చేసుకోవాలన్నారు. అలాగే కూరగాయల సాగులో కూడా మెలుకువ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. రైతులు సహజ పద్ధతుల ద్వారా పండించిన పంటలను ఎక్స్పర్ట్ చేయడం కూడా జరుగుతుందన్నారు. శిక్షణ నిర్వాహకులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు మున్సిపల్ కమిషనర్ బదిలీ

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించిన బి.శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల్లో భాగంగా హుజూర్నగర్ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పలువురు ప్రసంగిస్తూ, ఆలేరు మున్సిపాలిటీలో ఆయన పనిచేసిన కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పాలనలో క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ వీడ్కోలు సభను మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, జూనియర్ అకౌంటెంట్తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల విశ్వాసం పొందేలా పనిచేయాలి




జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

**ప్రజాపక్షం/నలగొండ:** ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా,బాధ్యతాయుతంగా సేవలందిస్తూ ప్రజల విశ్వాసం పొందేలా పని చేయాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ సూచించారు.జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి,వాటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు మరింత కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.బుధవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు,పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, కేసుల విచారణలో అధికారుల చొరవ,నేరస్తులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా చేపడుతున్న ముందస్తు చర్యలపై సమీక్ష నిర్వహించారు. నిఘా వ్యవస్థలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఎస్‌బి డిఎస్‌పి మల్లారెడ్డి, డిఎస్‌పిలు శివరాం రెడ్డి,రాజశేఖర రాజు,శ్రీనివాసరావు,రవి, సిఐలు,ఎస్‌ఐలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ జిల్లా సైబర్ వారియర్స్‌కు రాష్ట్ర స్థాయి గుర్తింపు**

సైబర్ నేరాల నియంత్రణతో పాటు ప్రజలకు సైబర్ అవగాహన కల్పించడంలో ఉత్తమ సేవలు అందించిన నల్లగొండ జిల్లా సైబర్ వారియర్స్‌కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు చెందిన సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుళ్లు కె.సత్యనారాయణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఆర్.శ్రీనివాస్ టుటౌన్ పోలీస్ స్టేషన్‌లు తమ ప్రతిభకు గాను తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు,బహుమతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపాలిటీపై ఎగిరేది బిజెపి జెండానే!

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట మున్సిపాలిటీపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బందారు విజయలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ ప్రజల విశేష ఆదరణ ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో 12 వార్డుల్లోనూ పార్టీ శ్రేణులు కసిగా పనిచేసి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ప్రసంగించారు.



## మార్కండేయ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలోని సిరిపురం గ్రామంలో మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా మార్కండేయ గుడిలో ప్రత్యేక పూజలు ఉత్సవ కమిటీ ,నిర్మాణ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కుల దైవమైన భక్త మార్కండేయను భక్తిశ్రద్ధలతో కొలిచి, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ వేడుకలలో గ్రామ ఉపసర్పంచ్ మూడుదుద్ద అనూష రమేష్, మాజీ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ పున్న వెంకటేశం, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ శ్రీనాథం, సంగిశెట్టి మహేష్, నిర్మాణ కమిటీ అధ్యక్షులు గుండు రాములు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాపోలు విశ్వనాథం పాల్గొన్నారు.





## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి,ఎమ్మెల్యేలు

**ప్రజాపక్షం/హాలియా:** హాలియా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ కుటుంబాన్ని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డిలు పరామర్శించారు.బుధవారం హాలియాలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో నారాయణ గౌడ్ మాతృమూర్తి కాకునూరి బాలమ్మ దశదినకర్మలను నిర్వహించారు.పార్టీకి విధేయుడైన నారాయణ గౌడ్ కుటుంబాన్ని ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జై వీరెడ్డిలు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.కార్యకర్తల కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటామని ఎంపీ,ఎమ్మెల్యేలు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రోడ్డు భద్రతా నియమాలను పాటించి జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని పోచంపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్‌లో భాగంగా బుధవారం ఆయన పోలీస్ బృందంతో పోలీసు స్టేషన్ పరిధిలో బ్లాక్ స్పాట్‌లను గుర్తించి బైక్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.

## రోడ్డు భద్రతలపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/రామన్నపేట :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఎరైవ్ ఎలివ్ క్యాంపెయిన్ 2026 కార్యక్రమాన్ని సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నాగరాజుల ఆధ్వర్యంలో గత వారంరోజుల నుండి రామన్నపేట మండలంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు, ఆటో డ్రైవర్ లకు, ట్రాక్టర్ డ్రైవర్‌లకు మరియు రామన్నపేట ట్రావెల్స్ యజమానులకు, రామన్నపేటలో రోడ్ సెఫ్టీ గురించి అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మరియు మద్యం త్రాగి వాహనాలను నడపడం ప్రాణాంతకమని తెలియజేసినారు. రోడ్డు ప్రమాదాల వలన ఎంతో మంది వికలాంగులుగా మారుతున్నారని, మరెందరో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.

## మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పూజలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మార్కండేశ్వర స్వామి 49వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలి రోజు జరిగిన అంకురార్పణ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ ధర్మకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, భారత లవ్ కుమార్, ఆలయ ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, ధర్మకర్తలు భక్తులు తదితరులు ఉన్నారు.

# ప్రజా ఉద్యమాలకు పునరంకితం




**-సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా**
**-బెలూన్లు ఎగురవేసిన సిపిఐ నేతలు**

ప్రజాపక్షం/ఖమ్మం : ప్రజా ఉద్యమాలకు పునరంకితమవుతున్నామని భవిష్యత్తులో విస్తృత ప్రాతిపదికన ప్రజా ఉద్యమాలను నిర్వహించనున్నామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు ముగిసిన సందర్భంగా బుధవారం సాయంత్రం సిపిఐ నాయకులు బెలూన్లు ఎగురవేశారు. సమావేశ స్థలం వద్ద ఎర్రటి బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి ఎగురవేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్‌కె సాబీర్‌పాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా పులిగుండాల అభివృద్ధి



**-జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రం సింగ్**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జిల్లాలో ప్రకృతి పర్యాటకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న పులిగుండాలలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రం సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా అటవీ శాఖాధికారి సిద్ధార్థ్ విక్రం సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పులిగుండాల పర్యాటక కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సందర్శకుల భద్రత, వసతులు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని అధికారుల బృందం ప్రాజెక్టులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎఫ్‌వో మాట్లాడుతూ పర్యాటకుల కోసం పూర్తి స్థాయి వసతులతో కాటేజీలతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల్లో, కాటేజీలలో నిరంతరం విద్యుత్ సౌకర్యం, లైటింగ్ వ్యవస్థ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక ప్రాంతంలో పారిశుధ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. టాయిలెట్ బ్లాక్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాచ్‌టవర్ ద్వారా ప్రకృతిని వీక్షించేలా, పూర్తి సమాచారం ఉండేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పులిగుండాలలోని అపారమైన ప్రకృతి సంపదను పర్యాటకపరంగా వినియోగించుకోవడం ద్వారా జిల్లా ఆదాయం పెరగడమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు.

# చెరువు సమీప వీధితో ప్రజల ఇక్కట్లు..!

**- అనేక ఏళ్లుగా ప్రజల ఇబ్బందులు**
**-శాశ్వత మరమ్మతులు చేపట్టేదెన్నడో..?**
**-కొత్త పాలక వర్గం సమస్య పరిష్కరించేనా..!?**

ప్రజాపక్షం/బోనకల్‌: మండలంలోని ముష్టికుంట్లలో చెరువు సమీపంలో ఉన్న వీధిలో వర్షాకాలంలో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు చేరి ప్రజలు అనేక రకాలుగా ఇక్కట్లు పడుతున్నారు. గతంలో పలువురు సైడ్ డ్రైనేజీని ఆక్రమించడంతో వర్షపు నీరు చెరువులోకి వెళ్లకుండా సమీప వీధిలోకి పెద్ద ఎత్తున నీరు చేరేది. దీంతో వీధిలో నివసించేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై ప్రజావాణిలో ప్రత్యేక అధికారులకు, స్థానిక ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఫిర్యాదు చేయడంతో అధికారులు ఆక్రమణ తొలగించడం జరిగింది. అయినప్పటికీ తాత్కాలికంగా సమస్య పరిష్కరించినప్పటికీ, శాశ్వతమైన పరిష్కారం లభించకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువు దగ్గర ఉండటం, వీధి లోతట్టులో ఉండడం, వర్షాకాలంలో వర్షపు నీరు ఎక్కువ మొత్తంలో ఈ వీధి గుండా ప్రవహించడంతో పెద్ద మొత్తంలో నీరు ఈ వీధిలోని ఇళ్లలోకి చేరి పెంకుటిల్లు, మట్టి ఇళ్లు దెబ్బతింటున్నాయి. వర్షాకాలం వారాల తరబడి నీరు ఉండడం, ఆ తర్వాత ఆ నేల ఎడిపోవడానికి మరో వారం పట్టటంతో ఆ వీధిలోని ఇళ్లకు చెదలు వచ్చి శిథిలావస్థకు చేరుతున్నాయి.

**-సిమెంట్ రోడ్డు, డ్రైనేజీలను నిర్మించాలి**



**చింతల ఏడుకొండలు, ముష్టికుంట్ల**

అనేక యేళ్లుగా వీధిలో ఎటువంటి మరమ్మత్తులు చేయకపోవడం, చెరువు దగ్గరగా ఉండడంతో వర్షపు నీరు వీధిలో చేరుతుంది. వీధిలోని మట్టి రోడ్డును ఎత్తుపెంచి, సిసి రోడ్డు, డ్రైనేజీలను ఏర్పాటు చేయాలి. తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వతమైన పనులు చేయడంతోనే సమస్య పరిష్కారం అవుతుంది.

**-పెంకుటిల్లు దెబ్బతిని శిథిలావస్థకు చేరింది**

**ఆకెన వెంకన్న, ముష్టికుంట్ల**



వర్షపు నీరు పెద్ద ఎత్తున ఇంటిలోకి చేరి రోజుల తరబడి ఉండడంతో పెంకుటిల్లు దెబ్బతింది. మట్టి గోడలు నీటిలో నానడం వల్ల పై కప్పు కలపకు చెదలు పట్టి దెబ్బతింటున్నాయి. ఇలాగే మరో రెండేళ్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరితే ఇళ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుతుంది. ఇళ్లు పూర్తిగా ధ్వంసం అవుతుంది. వీధిని ఎత్తు పెంచాలి. డ్రైనేజీలను ఏర్పాటుతో పాటు, సిమెంట్ రోడ్డును నిర్మించాలి.

**-గ్రామంలో మౌళిక సదుపాయాలను కల్పించాలి**

**ఆకెన పవన్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు**



గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి. పల్లె దవాఖాన శిథిలావస్థకు చేరింది. వర్షాకాలంలో వరద నీరు చేరి దోమలకు ఆవాసంగా మారుతుంది. నూతన బిల్డింగ్ మంజూరుకు పాలకవర్గం కృషి చేయాలి. ముఖ్యంగా శ్మశాన వాటికలో విద్యుత్ మోటార్ లేకపోవడంతో అంత్యక్రియలకు వచ్చే వారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తక్షణమే విద్యుత్ మోటారు ఏర్పాటు, నీటిట్యాంక్‌లను ఏర్పాటు చేయాలి. ప్రధాన రహదారులలో సైడ్ డ్రైన్‌లను దాటి ప్రహరీ గోడలను నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయి. సైడ్ డ్రైన్ పూడిక, దోమల ఉధృతి కట్టడి చేయాలి.

# డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్‌కు ఘన సన్మానం



ప్రజాపక్షం/బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం గ్రామానికి చెందిన కేంబ్రిడ్జ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైయస్సార్ కడప జిల్లాలో అరుదైన గౌరవం దక్కింది. జమ్మలమడుగు మండలం ఆదర్శ గ్రామమైన యస్ ఉప్పలపాడు గ్రామంలో కేంబ్రిడ్జ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిఎం కమ్యూనిటీ హాల్ ఏర్పాటులో తనదైన పాత్ర పోషించి నిర్ణిత గడువు లోపు పూర్తి చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయ ఆనంద్ బుర్రి బాలచందర్‌ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంత గౌరవం వరించినందుకు నాకు అవకాశం కల్పించిన శ్రీనివాస్ రెడ్డికి, ఐఏఎస్ అధికారి విజయనంద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



ప్రజాపక్షం/తుర్కపల్లి : విద్యార్థులు, యువత క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని దత్తాయపల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో సీఎం కప్ ద్వారా యువతలోని క్రీడా స్ఫూర్తిని వెలికితీసి అవకాశం కల్పించడం మంచి విషయమని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల సర్పంచ్లు, దత్తాయపల్లి ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ యాదవ్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తాజా మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్‌లో చేరిక



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలో 15వ వార్డ్ కాంగ్రెస్ తాజా మాజీ కౌన్సిలర్ ఏర్పుల తర్శణ రవి కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ పాతవారిని కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయవలసిందిగా వారిని కోరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో రమేష్,నాగరాజు,శ్రీను, కోటయ్య, క్రాంతి, వెంకన్న, అశోక్, ఆంజనేయులు ఉన్నారు.

# సాఫ్ట్‌బాల్ పోటీల పరిశీలకుడిగా పీడీ ఆర్.వీరేశం

ప్రజాపక్షం/బొమ్మలరామారం : నిజామాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కమ్మరపల్లి నందు ఈ నెల 21 నుంచి 23 వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలబాలికల విభాగ 69వ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్షిప్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జడ్పీహెచ్ఎస్ జలాల్పూర్ పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ ఆర్.వీరేశంను బాలుర విభాగ పరిశీలకుడిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఉషారాణి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వీరేశం సాఫ్ట్‌బాల్ క్రీడలో 15 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగినవారు. సీనియర్ సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడిగా జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడమే కాకుండా, జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న రాష్ట్ర జట్టుకు కోచ్‌గా కూడా సేవలందించారు. వీరేశం నియామకంపై జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ కందాడి దశరథ రెడ్డి, టీ.జి.పేట యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లేశం, పేటా టీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఉద్యోగి అంతిమయాత్రలో ఎమ్మెల్యే

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : తీవ్ర అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందిన పోచంపల్లి పట్టణం ఉపాధి హామీలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న పెద్దల బాబు పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొని మానవత్వాన్ని చాటారు. కుటుంబానికి అండదండలుగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# నరసాపురంలో సమ్మక్క సారలమ్మ జాతర



**-జాతరకు పోటెత్తిన భక్తులు.. రాజకీయ నేతలు**
**-వన దేవతలను దర్శించుకున్న వద్దిరాజు రవిచంద్ర, రేగా**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలపరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో కొలువైన వనదేవతలను దర్శించుకోడానికి ఈ గిరిజన జాతర ప్రారంభమయ్యింది. దీంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు సామాన్యులే కాదు రాజకీయ ప్రముఖులు కూడా నరసాపురం చేరుకుంటున్నారు. ఈ జాతరలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు దర్శించుకొని జిల్లా ప్రజలను చల్లగా దీవించాలని వేడుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. మండలం పడమటి నరసాపురం గ్రామంలో జరుగుతున్నటువంటి వనదేవతల సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరలో మొదటి రోజు పూజా కార్యక్రమాలను కమిటీ వారు ఘనంగా నిర్వహించిరు. ఈ పూజా కార్యక్రమాలలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొని వనదేవతలను దర్శించుకున్నారు. వీరితో పాటు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు రేగా కాంతారావు కూడా పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. మూడు రోజులు ఈ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. మొక్కులు చెల్లించుకొనుటకు వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, యాదల్లపల్లి వీరబద్రం, దారావత్ దేవిక, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాళ్లూరి రామారావు, రెడ్డిబోయిన రాము, పురస్తపురవు రామకృష్ణ పోతురాజు రామారావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి ప్రకాష్, కట్టం మహాన్ రావు, ఇల్లంగి తిరుపతి పదిమళ్ళ రాంబాబు మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన డిగ్రీ విద్యార్థులు




**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్వంచ పేటచెరువులోని చరిత ఆర్గానిక్ వ్యవసాయ, సోలార్ డ్రయర్స్ క్షేత్రాన్ని బుదవారం సంధర్శించారు. ఈ సంధర్భంగా ఆర్గానిక్ సాగు విధానాలు, రసాయన రహిత వ్యవసాయం, బయో ఎరువుల వినియోగం పద్దతులతో సాగు విధాన వివరాలను తెలుసుకొన్నారు. సోలార్ డ్రయింగ్ పద్దతులతో జరిగే విలువ జోడింపును ప్రత్యక్షంగా తెలుసుకొన్నారు.ఆర్గానిక్ కూరగాయలు, పండ్లు, పొడర్లు, ఇతరత్రా ఆహార ఉత్పత్తులను ప్రాసెస్ చేసే విధానాలపై నిర్వాహకులు విద్యార్థులకు సవివరంగా తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల వాణిజ్య విభాగాధిపతి పారెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్గానిక్ సాగు ద్వారా కేవలం పంటల ఉత్పత్తి కాకుండా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, డిజిటల్ ఫ్లాట్‌ఫార్మ్‌ల ద్వారా క్రయ విక్రయాలతో మంచి లాభాలను గడించవచ్చని చెప్పారు. సోలార్ డ్రయర్స్, ఆర్గానిక్ ఫొడర్‌లు, పికిల్స్, బయో ఎరువుల తయారీ వంటి వాటితో గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందన్నారు. అదీ కాక ప్రజలు ఆర్గానిక్ పంట ఉత్పత్తులతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు బి. రమేష్, దివ్య, తేజ, విద్యార్థులు, చరిత ఆర్గానిక్ నిర్వాహకులు భీమన్న పాల్గొన్నారు.

# సింగరేణిలో సైట్ విజిట్ విధానాన్ని రద్దు చేయాలి

**- వినతి పత్రం ఇవ్వకుండా అడ్డుకున్న పోలీసులు**
**- తల్లి సింగరేణికి వినతి పత్రం సమర్పించిన టిబిజికేఎస్**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** సింగరేణి సంస్థలో సైట్ విజిట్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, దానిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్, టిబిజికేఎస్ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం సింగరేణి ఏరియా హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపట్టిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంఎల్‌ఏ రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం మితమీరిన జోక్యాన్ని తగ్గించుకోవాలన్నారు. సైట్ విజిట్ విధానంతో ఇష్టాను సారంగా పిలిచిన టెండర్లు మొత్తాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్కతో పాటు మరో మంత్రి మూకుమ్మడిగా సింగరేణిలో సొంత పెత్తనాన్ని మొదలుపెట్టి సైట్ విజిట్ విధానానికి తెరలేపి తమ వారికి మేలు చేకూర్చుకునేలా, సింగరేణి సొమ్మును అప్పనంగా దోచిపెట్టేలా కుటిల ప్రయత్నాలు సాగిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం సైట్ విజిట్ విధానాన్ని ఎలా అంగీకరించిందని, దీనిపై కేంద్ర బొగ్గు శాఖా మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేవలం సింగరేణిలో మాత్రమే సైట్ విజిట్ విధానాన్ని ప్రవేశపెట్టారని, దీనిని రద్దు చేసి సిబిఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. లేదంటే సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు మరో పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. అనంతరం సింగరేణి అధికారులకు వినతి పత్రాన్ని అందివ్వడానికి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. దీంతో హెడ్ ఆఫీస్ ముందు ఉన్న తల్లి సింగరేణికి టిబిజికేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరి కాపు కృష్ణ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సత్తుపల్లి, చంద్రుగొండ, మణుగూరు, ఏరియాల టిబిజికేఎస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏజెన్సీలో దళితులకు దక్కని ప్రభుత్వ ఫలాలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఏజెన్సీలో దళితులకు ప్రభుత్వ ఫలాలు అందని ద్రాక్షలా మారాయని మాలమహానాడు జిల్లా కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ అన్నారు. స్థానిక ఎంపి కాలనీలో బుధవారం ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో తరాలుగా నివశిస్తున్న దళితులకు అన్యాయం జరుగుతోందని, పెద్దపెద్ద చదువులు చదివినప్పటికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు స్వార్ధ రాజకీయ నేతలు ఏజెన్సీ దళితులపై చవతి తల్లి ప్రేమను చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో నివశిస్తున్న దళితులకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కొండ, శ్యామ్, దశంబాబు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కరకగూడెం:** ప్రజాపక్షం ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను ప్రజా పక్షం విలేకరి దుర్గం ప్రేమ్ కుమార్ చేతుల మీదుగా అధికారులు ఎంపిడిఓ కుమార్, ఎంపీ ఓ మారతి తదితరులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు అధికారులకు సమాచారం అందించడంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం విలేకరి దుర్గం ప్రేమ్ కుమార్, ఎన్ఎస్ఎఫ్ నేతకాని స్టూడెంట్ మండల అధ్యక్షులు జాడి దినేష్, కార్యదర్శులు జిమ్మిడి విజయ్, రామకృష్ణ, వీరన్న, రవి, శ్రీనాథ్, సురేష్, రాము, నాగేశ్వరరావు, రామకృష్ణ, అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ రామటంకి మోహన్ రావు పాల్గొన్నారు.

# కుంజా శ్రీను కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ పంచాయితీ ఎస్‌పి బంజార గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంజా శ్రీను కుమార్తె కుంజా రమ్య(4)అనారోగ్య కారణంగా మరణించారు. ఈవిషయం తెలుసుకొని గొల్లగూడెం సర్పంచ్, ఉపసర్పంచ్ కొండ్రు సోమయ్య, బొల్లినేని గణేష్‌లు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో కుంజా కాంతయ్య, పోతురాజు ముత్తయ్య, రాసాల రమేష్, దుబాకుల కృష్ణ, కొండ్రు సంధ్య, గోకినపల్లి సురేష్, గజ్జి లోహిత్, జక్కుల మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్‌లో ఉచిత అక్షరాభ్యాస వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు శ్రీ సరస్వతి మాత పుట్టిన రోజు సందర్భంగా అంగరంగ వైభవంగా బూర్గంపాడు మం డల పరిసర ప్రాంతంలో మూడు సంవత్సరాలు ఆపై పడిన చిన్నారులకు ప్రతి సంవ త్సరం వలె ఈ సంవత్సరం కూడా వేద పండితులు ఆధ్వర్యంలో ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహిస్తున్న ట్టు బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ గురు బ్రహ్మ అవార్డు గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అక్షరాభ్యాస ముహూర్తము ఈనెల 23 శుక్రవారం ఉదయం 8గంటలకు బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని, మీ చిన్నారులకు అక్షరాభ్యాసం చేసుకోవాలనుకునే తల్లిదండ్రులు చిన్నారుల పేర్లు ముందుగా బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకై సెల్ 9866283566, 7675040619ను సంప్రదించాలని తెలిపారు.

# తులసిరామ్‌కు నివాళి



**ప్రజాపక్షం/కారేపల్లి:** బోటితండ గ్రామ పంచాయితీలో నూతనంగా ఏకగ్రీవంగా కాబడిన సర్పంచ్ భూక్యా తులసిరామ్ అనారోగ్యం కారణంగా హఠాత్ మరణం పొందారు. ఈవిషయం తెలిసిన వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ వారి స్వగృహం నందు తులసిరామ్ పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో పాటు నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని సమిష్టిగా విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వివిధ వ్యాపార సముదాయాల్లో పనిచేస్తున్న బాలికార్మికులను గుర్తించి షాపుల యజమానులపై కేసులు పెట్టాలన్నారు. బడి ఈడు పిల్లలను బడుల్లో చేర్పించే కార్యక్రమం అంతా సమన్వయంతో విజయ వంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు స్వర్ణలత లెనిన, సంజీవరావు, షర్ఫుద్దీన్, సిడబ్ల్యూసి మెంబర్లు సాదిక్ పాషా, సుమిత్రదేవి, అంబేద్కర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# బచ్చల లక్ష్మయ్య మరణం బాధాకరం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలపరిధిలోని నల్లబండ బోడు గ్రామానికి చెందిన గ్రామీణ నిరుపేదల సంఘం జిల్లా నాయకుడు బచ్చల లక్ష్మయ్య మృతి బాధాకరమని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ ప్రాంతంలో గిరిజను ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తన వంతు సహాయ సహకారాలు అందించారని ఆదివాసి నిరుపేదల కొరకు ఎల్లప్పుడూ అలుపెరుగని పేదల పక్షాన పోరాటం చేశారని వారి మరణం ఈ ప్రాంత ఉద్యమాలకు తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు సిపిఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి వెంట ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు తదితరులు నివాళులర్పించారు.